AP 4PG 10 05 2025 SATURDAY qxp_Layout 1 10-05-2025 05:40 AM Page 1


విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం శ్రీ సత్యసాయి 5
శనివారం 10 మే 2025

# ఉరవకొండ ఛాయాపురం ప్రజా వేదిక లో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి

- జూలై 10న హంద్రీనీవా నీరు విడుదల
- హంద్రీనీవా మిగులు పనుల పూర్తికి రూ. 3,873 కోట్లు
- ఫేజ్ 1లో 1,98,000 ఎకరాలకు,
- ఫేజ్ 2లో 4,04,500 ఎకరాలకు సాగునీరు
- ఉరవకొండ ప్రజల అభిప్రాయాలను సీఎం దృష్టికి తీసుకెళ్లిన రాష్ట్ర ఆర్థిక మంత్రి
- వెండి తాంబానిని అందించి సాదర స్వాగతం పలికిన జెసి ప్రభాకర్ రెడ్డి, జేసీ అస్మిత్ రెడ్డి





ఉరవకొండ, మే 9 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం చాయాపురంలో శుక్రవారం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్షేత్రస్థాయిలో హంద్రీనీవాపనలను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలకగా తాడిపత్రి జెసి ప్రభాకర్ రెడ్డి, జెసి ఆస్మిత్ రెడ్డి ముఖ్యమంత్రి చిత్రపటంతో కూడిన వెండి తాంబానిని అందించి సాదర స్వాగతం పలికారు. అనంతరం ప్రజా వేదిక సందర్భంగా దేశ రక్షణలో అసువులు బాసిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ముఖ్యమంత్రి రెండు నిమిషాలు మౌనాన్ని పాటించారు.

అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ 10న హంద్రీనీవా సుజల ప్రవంతి ద్వారా నీటిని విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రాజెక్టులో ఫేజ్ – 1, 2 కింద 554 కి.మీ. మేర కాలువ లైనింగ్, వెడల్పు పనులకు రూ.3,873 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలలలోనే హంద్రీనీవా పనులను శరవేగంగా పూర్తి చేస్తోందని అన్నారు. పోలవరం–బనకచర్ల పూర్తయితే సీమలో కరువు అనే మాట వినబడదని, రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరు అందుతుందని ముఖ్యమంత్రి అన్నారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సీఎం మాట్లాడారు. 2014లో ఉరవకొండ నియోజకవర్గం లో హంద్రీనీవా కాలువ వెడల్పుకు జాతీయ రహదారి హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పునకు శంకుస్థాపన ఆ రోజే చేశానని ముఖ్యమంత్రి అన్నారు. మనందరి ప్రియతమ నేత ఎన్టీఆర్ కల హంద్రీనీవా. ఆనాడు రాయలసీమకు నీరు లేదు. ఎడారిగా మారిపోతుందని అందరూ చేతులెత్తేశారు. అలాంటి పరిస్థితుల్లో నమ్మకం కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్. ఆనాడు కృష్ణా జలాలను బచావత్ అవార్డు ప్రకారం కేటాయించేవారు. మిగులు జలాలు వాడుకునే అవకాశం ఏపీకి ఉందని భావించిన ఎన్టీఆర్ హంద్రీనీవా, గాలేరు, నగరి, తెలుగుగంగ వంటి ప్రాజెక్టులు తెచ్చి సీమ దశదిశా మార్చే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత నేను ముఖ్యమంత్రి అయ్యాక సీమకు ఏం చేయాలో అన్నీ చేశానని ఈ జిల్లా రూపురేఖలు మార్చాలని నిర్ణయించామని అందులో భాగంగా నేడు హంద్రీనీవా వెడల్పు పనులు లైనింగ్ పనులు చేస్తున్నామని రాయలసీమ రతనాలసీమ చేస్తానని ఆరోజు చెప్పానని మొన్నటి ఎన్నికల్లో కూటమికి జిల్లా వాసులు పట్టం కట్టారు. ప్రజల మేలును ఎన్నటికీ మరువలేనని ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం రైతాంగం కోసం హంద్రీనీవాను వెడల్పు చేస్తానని చెప్పిన గంటలో జీవో ఇచ్చాను ముఖ్యమంత్రి అన్నారు.

అనంతరం రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ మొన్న జరిగినటువంటి సార్వత్రిక ఎన్నికల్లో నన్ను గెలిపించి మంత్రిని చేసిన నా ప్రజలను ఎన్నిటికి మర్చిపోలేని ఈ ప్రజా వేదిక సందర్భంగా తెలియజేస్తున్నానని రాష్ట్ర మంత్రి అన్నారు. 2014లో మేం గెలిచాక మా నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీమ ప్రాజెకక్టులపై దృష్టి పెట్టారని కియా పరిశ్రమను ఏపీకి రమ్మంటే నీళ్లు ఎక్కడున్నాయో చెప్పమన్నారు. ఆరు నెలల సమయం తీసుకుని గొల్లపల్లి ప్రాజెక్టు పూర్తిచేసి ఐదేళ్లలోనే కరువు జిల్లాకు కియా వచ్చేలా చేశారని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో ఒక్క రూపాయి ఖర్చు పెట్టారా కాల్వల్లో గంప మట్టి తీశారని ఆయన ప్రశ్నించారు.

2014–19 మధ్యకాలంలో ఇక్కడ ఇరిగేషన్ కోసమే రూ. 70 వేల కోట్లు ఖర్చు చేశాం. ఒక్క రాయలసీమలోనే రూ. 12, 441 కోట్లు ఖర్చు చేశాం. హంద్రీనీవాలో రూ. 4,200 కోట్లు ఖర్చు చేశాం. 10 మీటర్ల నుంచి 16. 5 మీటర్ల వెడల్పు చేశాం. 40 టీఎంసీ నీరు తెచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ సీజన్ లోనే పనులు పూర్తి చేస్తాం. 23 నుంచి 34 ప్యాకేజీలు పనులు పూర్తయ్యాయి. గొల్లపల్లి, మడకశిర బ్రాంచ్ కెనాల్ పూర్తిచేశాం. చెర్లోపల్లి , జీడిపల్లి ప్రాజాక్టులు పూర్తిచేశాం. హంద్రీనీవా ప్రాజెక్టు కోసం 512 ఏజెన్సీలు పనిచేస్తున్నాయి. మొత్తంగా 1040 మిషన్లు పనిచేస్తున్నాయి. మొన్నటి వరకూ పుట్టపర్తి చుట్టుపక్కల నీరు కనిపించేది కాదు. ఇప్పుడు ఎక్కడ చూసినా నీరు కనిపిస్తుంటే ఆనందంగా ఉందనీ నీరు అందడంతోనే రైతుల్లో ధైర్యం వచ్చిందినీ అందుకు హంద్రీనీవానే కారణం. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి సమీపంలోని హంద్రీ నుండి నీవా వరకు హంద్రీనీవా కాలువ 770 కిలోమీటర్లు పొడవు ఉందని ఇది ఆసియాలోనే పొడవైనదిగా నిలిచిందని ప్రాజెక్టు పూర్తయితే ఫేజ్–1 కింద కర్నూలు జిల్లాలో 77,094, నంద్యాల జిల్లాలో 2,906, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాలు... మొత్తం 1,98,000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఫేజ్–2 కింద అనంతపురం జిల్లాలో 33,617, సత్యసాయి జిల్లాలో 1,93,383, కడప జిల్లాలో 37,500, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాలు కలిపి మొత్తం 4,04,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈ నీటితో హార్టికల్చర్ పంటలు వేసుకుంటే రైతాంగం ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఇజ్రాయిల్ దేశంలో అప్పట్లోనే మైక్రో ఇరిగేషన్ తో పంటలు పండించేవారు. ఈ విధానానికి దేశంలో మనమే మొదటిగా శ్రీకారం చుట్టాం. గత ఐదేళ్లలో డ్రిప్ , మైక్రో ఇరిగేషన్ పథకాలు ఇవ్వలేదు. దేశంలోనే 90 శాతం డ్రిప్ ఇరిగేషన్ కు సబ్సిడీ ఇచ్చేది ఏపీ ప్రభుత–్వమే . పోలవరం–బనకచర్ల పూర్తయితే రాష్ట్ర ముఖచిత్రం మారిపోతుంది. 2 వేల టీఎంసీల నీరు గోదావరి నుంచి సముద్రంలోకి పోతోంది. అందులో 300 టీఎంసీ నీరు మనం తెచ్చుకోగలిగితే రాష్ట్రమంతా సస్యశ్యామలం అవుతుంది. ప్రతి ఎకరాకు నీరు అందుతుంది. రైతులు బంగారం పడిస్తారు. ప్రాజెక్టు కోసం రూ. 81 వేల కోట్లు కావాలి. సంకల్పం ఉ ంటే అదే దారి చూపుతుంది. పోలవరం నుంచి బనకచర్ల వరకూ నీరు తెస్తే తేదేపా ప్రభుత్వం సంకల్పం నెరవేరుతుందని ఆయన అన్నారు.

రాష్ట్రంలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని 63 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామని ఇందుకోసం రూ. 33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని ప్రతి కుటుంబానికి ఇల్లు, మంచినీటి కుళాయి , మరుగుదొడ్లు, కరెంటు, దీపం కింద గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలన్నదే తెదేపా లక్ష్యమని ఇప్పటికే 200కు పైగా అన్నాక్యాంటీన్లు ఏర్పాటు చేశామని మత్స్యకారులకు రూ. 20 వేలు వేశామని 16 వేలకు పైగా టీచరు పోస్టులు భర్తీ చేయబోతున్నాం. రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఏడాదిలో మూడు విడతల్లో రూ. 20 వేలు పెట్టుబడి సాయం అందిస్తామని తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ. 15 వేలు అందిస్తామని వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులకు ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టి త్వరలో హెల్త్ డిజిటల్ కార్డులు అందుబాటులోకి తెస్తామని ఆయన అన్నారు.

ఉరవకొండ అభివృద్ధిలో భాగంగా ఉరవకొండకు టెక్స్ టైల్ పార్క్ మజూరు చేస్తున్నాం. గొట్టిపాడు దగ్గర బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాం. కొట్టాలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేస్తున్నాం. జీడిపల్లి నిర్వాసితులకు వెంటనే పరిహారం అందిస్తాం. 40 వేల ఎకరాల్లో మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు పునరుద్ధరిస్తాం. రామసాగరం బ్రిడ్స్ ,జీడిపల్లి, భైరవారి తిప్ప , పేరూరు సహా అన్నింటికి ప్రాధాన్యత ఇచ్చి చేస్తామని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ అన్నారు. అదే విధంగా ఛాయాపురంలోని పార్వతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందిని ఇల్లు కట్టిస్తామని ఆమె నలుగురు పిల్లలకు ఒకొక్కరికి రూ. లక్ష డిపాజిట్ చేస్తామని రాష్ట్ర ఆర్థిక మంత్రి అన్నారు.

## జూలై 10న హంద్రీ-నీవా నీరు విడుదల

ఉరవకొండ, మే 9 (అనంత ప్రభ)

జూలై 10న హంద్రీనీవా సుజల ప్రవంతి ద్వారా నీటిని విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రాజెక్టులో ఫేజ్ – 1, 2 కింద 554 కి.మీ. మేర కాలువ లైనింగ్, వెడల్పు పనులకు రూ.3,873 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ఐదేళ్లు హంద్రీనీవా పనులు ఆగిపోయాయని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పనులను శరవేగంగా పూర్తి చేస్తోందని అన్నారు. పోలవరం–బనకచర్ల పూర్తయితే సీమలో కరువు అనే మాట వినబడదని, రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరు అందుతుందని అన్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం చాయాపురంలో హంద్రీనీవా సుజల ప్రవంతి పనులను క్షేత్రస్థాయిలో సీఎం పరిశీలించారు. అనంతరం చాయాపురంలో నిర్వహించిన ప్రజావేదికలో పాల్గొన్నారు. దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని సీఎం చంద్రబాబు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సీఎం మాట్లాడారు.

సీమను రతనాలసీమ చేస్తానని ఆరోజే చెప్పా

1996, మార్చి 11వ తేదీన నేను ఉరవకొండ నియోజకవర్గంలో హంద్రీనీవాకు శంకుస్థాపన చేశాను. మనందరి ప్రియతమ నేత ఎన్టీఆర్ కల హంద్రీనీవా. ఆనాడు రాయలసీమకు నీరు లేదు. ఎడారిగా మారిపోతుందని అందరూ చేతులెత్తేశారు. అలాంటి పరిస్థితుల్లో నమ్మకం కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్. ఆనాడు కృష్ణా జలాలను బచావత్ అవార్డు ప్రకారం కేటాయించేవారు. మిగులు జలాలు వాడుకునే అవకాశం ఏపీకి ఉందని భావించిన ఎన్టీఆర్ హంద్రీనీవా, గాలేరు, నగరి, తెలుగుగంగ వంటి ప్రాజెక్టులు తెచ్చి



సీమ దశదిశా మార్చే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత నేను ముఖ్యమంత్రి అయ్యాక సీమకు ఏం చేయాలో అన్నీ చేశాను. ఈ జిల్లాకు నేను ఎప్పుడు వచ్చినా ప్రత్యేకంగా ఈల సౌండ్ వస్తుంది. ప్రజలు పరుగెత్తుకొచ్చి జిందాబాద్ కొడతారు. ఈ జిల్లా రూపురేఖలు మార్చాలని నిర్ణయించాను. ఒకప్పుడు ఇక్కడ వేరుశెనగ పంటే వేసేవారు. పదేళ్లలో రెండేళ్లు మాత్రమే పంట వచ్చేది. నాయకులు నా దృష్టికి తెస్తే రైతులకు నష్ట పరిహారం ఇచ్చాం. నాకింకా గుర్తుంది. ఒకసారి కరువు వచ్చి మనుషులకు, పశువులకు నీరు లేదు. పశువుల కోసం చెరువుల దగ్గర క్యాంపులు పెట్టాం. కోస్తా నుంచి గడ్డి తెచ్చి పశువులను కాపాడాం. రాయలసీమ రాళ్ల సీమ అని చాలామంది అన్నారు. రతనాలసీమ చేస్తానని ఆరోజు చెప్పాను. మొన్నటి ఎన్నికల్లో కూటమికి జిల్లా వాసులు పట్టం కట్టారు.

## హంద్రీనీవా కాలువ పరిశీలనకు వచ్చిన జలవనరుల శాఖ మంత్రికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే అమిలినేని, టీడీపీ నాయకులు

అనంతపురం, మే 9 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం చాయపురం వద్ద హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను పరిశీలించేందుకు విచ్చేసిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గారిని, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ గారిని గుంతకల్లు రైల్వే గెస్ట్ హౌస్ నందు కలసి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి అమిలినేని లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్, మండల పార్టీ అధ్యక్షులు టీఆర్ తిప్పేస్వామి, ధనుంజయ, మాజీ జడ్పీటీసీలు గురుప్రసాద్, కొల్లాపురప్ప, జిల్లా అధికార ప్రతినిధి రామరాజు, సింగిల్ విండో అధ్యక్షులు మల్లిపల్లి నారాయణ, మాజీ సర్పంచ్ రాఘవేంద్ర బాబు తదితరులు..




కళ్యాణదుర్గం జీవనాడి అయిన బీటీపీ ప్రాజెక్ట్ పనులు కూడా త్వరితగతిన పునఃప్రారంభించి కళ్యాణదుర్గం ప్రాంత రైతులను ఆదుకోవాలని ఇదే విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారితో మాట్లాడి పనులు ప్రారంభించేలా చూడాలని మంత్రి నిమ్మల రామానాయుడు గారికి విన్నవించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, టీడీపీ నాయకులు

## ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచో ఫెర్రర్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

అనంత రూరల్, మే 9 (అనంత ప్రభ)

అనంతపురంలోని ఆర్డిటి ఫీల్డ్ ఆఫీసర్ నందు ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ ను శుక్రవారం రోజున రాప్తాడు నియోజకవర్గం సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్రం ఆర్డీటీ సేవలు నిలిపి వేయడంపై ఇటీవల జరుగుతున్న పరిణామాలపై ఆర్డిటి మంచో ఫెర్రర్ తో స్వచ్ఛందంగా కలిసి చర్చించారు. పేదల పాలిట ఆశాజ్యోతిగా విరాజిల్లుతున్న ఆర్డీటీ ఎఫ్సీఆర్ఏ ఖాతాను కేంద్రం నిలుపుదల చేయడాన్ని అన్ని వర్గాలు తీవ్రంగా వ్యతిరేకిస–్తున్నాయి. విదేశీ నిధుల ఖాతాను సీజ్ చేయడం సమంజసం కాదన్నారు.

ఆర్డీటీ సంస్థకు విదేశీ నిధులు ఆగిపోయిన అంశం నేపథ్యంలో రాప్తాడు మాజీ శా–సనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆ సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ ను కలిశారు. రాప్తాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆర్డీటీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ మాంఛో ఫెర్రర్ ని కలిసి ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్.సి.ఆర్.ఏ) రెన్యూవల్ కాకపోవడంపై చర్చించారు. గత 3 సంవత్సరాలుగా జరుగుతున్న పరిణామాలంటిని తెలుసుకున్నారు. ఆర్డీటీలో ఇప్పటి వరకు నిధులు లేని కారణంగా ఆగుతున్న సేవా కార్యక్రమాలు గురించి ఆరా తీశారు.



ఆర్డీటీ సంస్థ జిల్లాకు ఒక వరం లాంటిందని పేదరిక నిర్మూలనకు ఐదు దశాబ్దాలుగా ట్రస్టు అలుపెరగకుండా సేవలు అందించిందని ఆయన అన్నారు.

## మిడ్ పెన్నార్ కాలువ ఆధునీకరణ కోసం ముఖ్యమంత్రి కి వినతి పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

శింగనమల, మే 9 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం లో హంద్రీనీవా తొలి దశ ప్రధాన కాలువ వెడల్పు పనులు పరిశీలించేందుకు జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని అనేక సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ముఖ్యంగా మిడ్ పెన్నార్ కాలువ ఆధునీకరణ నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి మరియు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వినతి అందజేశారు.

మిడ్ పెన్నారు కాలువ ఆధునికరణ చేసి, సాగునీరు



సక్రమంగా పారెందుకు కృషి జరిగితే, పుష్కలంగా పంటలు పండేందుకు వీలవుతుందని తెలిపారు.

నియోజకవర్గ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.

AP 4PG 10 05 2025 SATURDAY qxp_Layout 1 10-05-2025 05:40 AM Page 2



## గృహ నిర్మాణ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన గొర్తి రుద్రమనాయుడు




యాడికి , మే 9 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ భవనం సమీపములో నూతన గృహ నిర్మాణ శాఖ కార్యాలయాన్ని యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రుద్రమ నాయుడు మాట్లాడుతూ నూతన గృహ నిర్మాణం కొరకు కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని హౌసింగ్ జేఈ లోకేష్ ను కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ జేఈ లోకేష్, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజేశ్వరి, వర్క్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ రఫీ, పట్టణ అధ్యక్షులు వెలిగండ్ల ఆదినారాయణ, ఐ టి డి పి అధ్యక్షులు నరసింహ చౌదరి, బీసీ సెల్ అధ్యక్షులు తిరంపురం నీలకంఠ, గుండా నారాయణస్వామి, కోడూరు నీలకంఠారెడ్డి, హాజీ మస్తాన్, భాష, రహంతుల్లా, వెంకటేష్, ఖాదర్ వలీ, హౌసింగ్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన వైసీపీ మండల కన్వీనర్ సంజీవ రాయుడు



యాడికి , మే 9 (అనంత ప్రభ)

యాడికి మండలము భోగాలకట్ట గుట్ట మీద శివాలయంలో శుక్రవారం జరిగిన తూట్రాళ్లపల్లి గ్రామం ఉయ్యాల వారి వివాహ మహోత్సవానికి ప్రత్యేక ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా తూట్రాళ్లపల్లి గ్రామ సర్పంచ్ వైసిపి మండల కన్వీనర్ ఎం.సంజీవ రాయుడు హాజరై నూతన వధూవరులు నాగేశ్వరరెడ్డి, భారతిలను నిండు నూరేళ్లు కలకాలం కలిసి ఉండాలని ఆశీర్వదించారు. ఆయనతో పాటు ఆర్.రామచంద్రరెడ్డి, కె. నారాయణరెడ్డి, వై. సుధాకర్ పాల్గొన్నారు.

## దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో ప్రాణాలర్పించిన అమర వీరుడు మురళీ నాయిక్




పుట్టపర్తి, మే 9 (అనంత ప్రభ)

సరిహద్దుల్లో మురళీ నాయిక్ ప్రదర్శించిన ధైర్య సాహసాలు దేశానికే కాక రాష్ట్ర ప్రజలందరికీ స్ఫూర్తిదాయకం అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని వీరజవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయసారధి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ రక్షణలో భాగంగా జరిగిన పోరాటంలో రాష్ట్రానికి చెందిన వీరజవాన్ మురళీ నాయక్ వీరమరణం పొందారు. ఆయన ఆత్మకు శాంతి మురళీ నాయిక్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారుదేశం కోసం తన ప్రాణాలను అర్పించిన యువ జవాను మురళీ నాయక్ పేరు చరిత్రపుటల్లో చిరస్మరణీయమైనదిగా నిలిచిపోతుంది. దేశ రక్షణలో ఆయన చూపిన ధైర్యసాహసాలు, పోరాట పటిమకు యావత్ దేశం గర్విస్తోంది తెలిపారు. కొంత సమయం మౌనం పాటించారు ఈ కార్యక్రమంలో జిల్లాలను ఉన్నతాధికారులుకలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



రాప్తాడు, మే 9 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం రాప్తాడు రూరల్ మండలం లోని ఇటీవల మృతి చెందిన పలు మృతుల కుటుంబాలను రాప్తాడు నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి శుక్రవారం రోజున మృతుల కుటుంబాలను పరామర్శించారు. కందుకూరు గ్రామానికి చెందిన సర్పంచు ప్రశాంత్ కుమార్ తండ్రి లింగమయ్య రెండు నెలల క్రితం అనారోగ్యంతో మృతిడి కుటుంబాన్ని శుక్రవారం రోజున పరామర్శించి ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. అలాగే ఇటుకులపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ సాకే నల్లప్ప ఇటీవల మృతి చెందడంతో శుక్రవారం రోజున ఇటుకులపల్లి గ్రామానికి వెళ్లిన నల్లప్ప కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అనంతరం అదే గ్రామానికి చెందిన యువకుడు రాజేష్ సూసైడ్ చేసుకొని మృతి చెందగా రాజేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే అదే గ్రామానికి ఈశ్వరమ్మ అనార్యోగ్యంతో మృతి చెందగా ఈశ్వరమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన జి. ఈశ్వర్ రెడ్డి బార్య ఒక నెల క్రితం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందారు. శుక్రవారం గ్రామానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## కిషోర్ బాలికలకు చట్టాలు బాల్య వివాహాలపై అవగాహన




యాడికి , మే 9 (అనంత ప్రభ)

యాడికి మండలం కోనుప్పలపాడు గ్రామంలోని సచివాలయంలో కిషోర్ బాలికలకు చట్టాలు బాల్య వివాహాలపై ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ కుమారి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలు బాలికల ఉజ్వల భవిష్యత్తుకు ఏర్పాటు చేసిన కిషోర్ వికాసం కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సమాజంలో బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలు, బాల్య వివాహాల నివారణ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు బడి మానివేసిన పిల్లలను బడిలో చేర్పించాలని, అలాగే చట్టాలపై అవగాహన కల్పిస్తూ ఐసిడిఎస్ ఎల్లప్పుడు కిషోర్ బాలికలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు మార్కే రామాంజనేయులు, సచివాలయం మహిళా పోలీస్ మోక్షలక్ష్మి, అంగన్వాడి టీచర్స్ పద్మావతి,జయమ్మ,వాణిలత, వి వో ఏ రామాంజనేయులు మరియు బాలికలు పాల్గొన్నారు


## ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు



కళ్యాణదుర్గం, మే 9 (అనంత ప్రభ)

హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను పరిశీలించేందుకు శుక్రవారం అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం చాయాపురానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు ఘన స్వాగతం పలికారు అనంతరం కళ్యాణదుర్గం నియోజకవర్గం జీవనాడి అయినా బిటిపి పనులను కూడా త్వరలో పునః ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని ఎమ్మెల్యే అమ్మిలినేని సురేంద్రబాబు కోరారు అంతకు మునుపు ముఖ్యమంత్రి చంద్రబాబు విచ్చేయకముందు హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను పరిశీలనలో భాగంగా ముందుగానే చేరుకున్న జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గారిని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారిని గుంతకల్లు రైల్వే అతిథి గృహం వద్ద ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు కళ్యాణదుర్గం తెలుగుదేశం నాయకులు ఘన స్వాగతం పలికారు రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి అమిలి నేనిలక్ష్మీనారాయణ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోల్ల లక్ష్మీదేవి రమేష్ మండల పార్టీ అధ్యక్షులు టి ఆర్ తిప్పేస్వామి ధనుంజయ మాజీ జెడ్పిటిసి కొల్లా పురప్ప గురు ప్రసాద్ జిల్లా అధికార ప్రతినిధి రామరాజు సింగిల్ విండో అధ్యక్షులు మల్లేపల్లి నారాయణ మాజీ సర్పంచ్ రాఘవేంద్ర బాబు తదితరులు కళ్యాణదుర్గం జీవనాడి అయినా బి టి పి ప్రాజెక్టు పనులను కూడా త్వరితగతిన పునః ప్రారంభించి కళ్యాణదుర్గం ప్రాంతం రైతులను ఆదుకోవాలని ఇదే విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు గారితో మాట్లాడి పనులు త్వరితగతిన పునః ప్రారంభించే విధంగా చూడాలని జలవనురుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు గారికి ఎమ్మెల్యే సురేంద్రబాబు కళ్యాణదుర్గం టిడిపి నాయకులు మంత్రిగారికి విన్నవించారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



అనంత రూరల్, మే 9 (అనంత ప్రభ)

అనంత రూరల్ మండలం రాచనపల్లి పంచాయతీ సిండికేట్ నగర్ కు చెందిన పూజారి సువర్ణ గోపాల్ కుమార్తె గాయత్రి సతీష్ వివాహా వేడుకలు అక్కంపల్లి సమీపంలోని జెపిఎస్ కళ్యాణ మండపం లో శుక్రవారం రోజున వైభవంగా నిర్వహించారు. ఈ వివాహా కార్యక్రమానికి రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మండల, స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి హాజరై నూతన వధూవరులనుఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం, మండల, స్థానిక,నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయం భవనాన్ని ప్రారంభోత్సవం చేసిన మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు



ఆత్మకూరు, మే9 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల పరిధిలోని పంపనూరు గ్రామ సచివాలయ భవనాన్ని మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు హాజరై రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి సచివాలయ సిబ్బంది తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడిపూటి నారాయణస్వామి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు వెంకటనారాయణ, వడ్డే నాగేంద్ర, కృష్ణమోహన్ చౌదరి, శశాంక్ చౌదరి, ఆక్కులన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, పద్మావతి, ఓబుళపతి, వెంకటేష్ నాయక్, గోవింద నాయక్, బాలా నాయక్, ప్రసాద్ నాయక్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి నివాళులు




అనంతపురం, మే 9 (అనంత ప్రభ)

అనంతపురం నగరంలోని క్లాక్ టవర్ సర్కిల్ నందు వీర జవాన్ మురళి నాయక్ గారి చిత్రపటానికి నివాళులర్పించిన అనంతపురం జిల్లా డిసిసి అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి లిగారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషోర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి వడ్డే శీన, శంకర్

వై మధుసూదన్ రెడ్డి గారు మాట్లాడుతూ

మన తెలుగు జవాన్ మురళీ నాయక్, పెనుకొండ, సత్యసాయి జిల్లా, జమ్మూ కశ్మీర్లో భారత్-పాకిస్తాన్ యుద్ధభూమిలో మార్టీర్త్వం పొందినందుకు గల దుఃఖం మనసులో ఉంది. ఆయన దేశానికి చేసిన అత్యున్నత బలి మనందరికీ శాశ్వతంగా ప్రేరణ ఇవ్వడంతో పాటు , ఆయన కుటుంబానికి నా హృదయపూర్వక సానుభూతి. ఈ దుఃఖ సమయంలో వేము వారి వద్ద నిలబడి ఉన్నాం







## తేనెలో ఇవి కలిపి రాస్తే నల్ల మచ్చలు మాయం అవుతాయ్..!



తేనెలో అందరికీ అందుబాటులో ఉండేదే. దీనిలో ఔషధ గుణాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. తేనెలో క్యాల్షియం, ఐరన్, సోడియం, ఫాస్ఫరస్, సల్ఫర్, పొటాషియం, విటమిన్ సి, బి వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. తేనె ఆరోగ్యాన్ని రక్షంచడానికే కాదు.. సౌందర్య సంరక్షణకు సహాయపడుతుంది. తేనెలోని యాంటీఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు.. చర్మ సంరక్షణకు మేలు చేస్తాయి. సూర్యరశ్మి, హార్మోన్ల మార్పుల, వృద్ధాప్యం కారణంగా.. చాలా మంది మహిళలు డార్క్ స్పాట్స్‌తో బాధపడుతుంటూ ఉంటారు. తేనె నల్ల మచ్చలను తేలికపరచి.. చర్మం రంగుతో సమం చేయడానికి సహాయపడుతుంది. మీరు నల్ల మచ్చలతో బాధపడుతుంటే.. ఈ ఐదు ఫేస్ మాస్క్ మీకు సహాయపడతాయి.

తేనె, నిమ్మరసం ఫేస్ మాస్క్..

ని మ్మరసం వంటి నేచురల్ స్కిన్ లైట్నర్స్ చర్మంపై డార్క్ స్పాట్స్‌ను తగ్గించడంలో సహాయపడుంది. ఈ ఫేస్ మాస్క్‌ను తయారు చేయడానికి ఒక టేబుల్ స్పూన్ తేనె, ఒక టేబుల్ స్పూన్ ఫ్రెష్ లెమన్ జ్యూస్ మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని మీ ముఖానికి అప్లై చేసిన తర్వాత.. 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వత గోరువెచ్చని నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. మంచి రిజల్ట్స్ ఉంటాయి.

తేనె, పసుపు ఫేస్ మాస్క్..

పసుపులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు మంటను తగ్గిస్తాయి, చర్మ సమస్యలను నయం చేస్తాయి. ఈ ఫేస్ మాస్క్ చేయడానికి ఒక టేబుల్ స్పూన్ తేనెకు చిటికెడు పసుపు పొడి కలిపి మిశ్రమాన్ని తయారు చేయండి. ఆ తర్వాత ముఖానికి అప్లై చేసి.. 10 - 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వత గోరువెచ్చని నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. ముఖంపై నల్లటి మచ్చలు తొలగుతాయి.

తేనె, దాల్చిన చెక్క ఫేస్ మాస్క్..

దాల్చినచెక్కలో యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉంటాయి. మొటిమలతో బాధపడేవారికి దాల్చిన మంచి మెడిసిన్ అనొచ్చు. అంతేకాకుండా, రక్త ప్రసరణను మెరుగుపరచి.. డార్క్ స్పాట్స్‌ను తగ్గిస్తుంది. ఈ ఫేస్ మాస్క్ తయార చేయడానికి ఒక టేబుల్ స్పూన్ తేనెలో చిటికెడు దాల్చిన చెక్క పొడి వేసి.. మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని మీ ముఖానికి అప్లై చేసి 10 నుంచి 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. మంచి రిజలట్స్ కోసం వారానికి రెండు సార్లు అప్లై చేయండి.

తేనె, బొప్పాయి ఫేస్ మాస్క్..

బొప్పాయిలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది, ఇది చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి, డార్క్ స్పాట్స్ రూపాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. పండిన బొప్పాయి గుజ్జు ఒక టేబుల్ స్పూన్ తీసుకుని, దానిలో తేనె కలిపి మెత్తని పేస్ట్‌లా తయారు చేసుకోండి. ఈ మిశ్మాన్ని ముఖానికి అప్లై చేసి.. 15 - 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత గోరువెచ్చని నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. మంచి రిజల్ట్స్ కోసం.. వారానికి ఒక సారి ఈ మాస్క్ అప్లై చేసుకోండి.

తేనె, కలబంద ఫేస్ మాస్క్..

కలబందలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు డార్క్ స్పాట్స్‌తో సంబంధం ఉన్న ఎరుపు, మంటను తగ్గిస్తాయి. దీనిలో చర్మానికి పోషణ ఇచ్చే.. విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఒక టేబుల్ స్పూన్ తేనె, 1 టేబుల్ స్పూన్ కలబంద గుజ్జు మిక్స్ చేసి పేస్ట్‌లా చేయండి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి.. 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. డార్క్ స్పాట్స్ మాయం అవుతాయి.